# క్రొత్త నిబంధనలో త్రిత్వము ఉన్నదా?

పాత నిబంధనలో త్రిత్వము, త్రియేక దేవుడు అనే పదములు లేవని ముందు పాఠములో నేర్చుకున్నారు గదా! ఇప్పుడు క్రొత్త నిబంధనలో త్రిత్వము, త్రియేక దేవుడు అనే పదములు ఉన్నవో లేదో చూద్దాం. అంతకు ముందుగా .... ఈ ఆకాశమును, భూమిని ఎవరు సృజించారు అనేది ముందు మనం తెలుసుకోవాలి. లేక ఎంతమంది కలిసి ఈ ఆకాశమును భూమిని కలిసి చేసారు అనేది కూడా మనం తెలుసుకోవాలి.

మీరు ఈ క్రింది వచనాలు చదివితే, దేవుడొక్కడే ఈ ఆకాశమును భూమిని చేసినట్లు మనకు చాలా ఈజీగా అర్ధం అవుతుంది. ఒకసారి ఈ వచనాలు అన్నీ చదవండి.

## ఆకాశానికి భూమికి యూవె యే దేవుడు:

==============================

ఆదికాండము 2:4 యెలోహీమ్ అయిన యావె  భూమిని ఆకాశమును చేసిన దినమందు భూమ్యాకాశములు సృజించబడినప్పుడు వాటి వాటి ఉత్పత్తిక్రమము ఇదే.

నెహెమ్యా 9:6 నీవే, అద్వితీయుడవైన యావె, నీవే ఆకాశమును మహాకాశములను వాటి సైన్యమును, భూమిని దానిలో ఉండునది అంతటిని, సముద్రములను వాటిలో ఉండునది అంతటిని సృజించి వాటినన్నిటిని కాపాడువాడవు. ఆకాశసైన్యమంతయు నీకే నమస్కారము చేయుచున్నది.

కీర్తనల గ్రంథము 146:6 ఆయన ఆకాశమును భూమిని సముద్రమును దానిలోని సర్వమును సృజించినవాడు ఆయన ఎన్నడును మాట తప్పనివాడు.

Isaac E. Kusuma

యెషయా 44:24 గర్భమునుండి నిన్ను నిర్మించిన నీ విమోచకుడగు యావె ఈలాగు సెలవిచ్చుచున్నాడు యావెనగు నేనే సమస్తమును జరిగించువాడను నేనొకడనే ఆకాశమును విశాలపరచినవాడను నేనే భూమిని పరచినవాడను

యెషయా 65:17 ఇదిగో నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని సృజించుచున్నాను మునుపటివి మరువబడును జ్ఞాపకమునకురావు.

యిర్మీయా 10:12 ఆయన తన బలముచేత భూమిని సృష్టించెను, తన జ్ఞానముచేత ప్రపంచమును స్థాపించెను, తన ప్రజ్ఞచేత ఆకాశమును విశాలపరచెను.

యిర్మీయా 51:15 నా జీవముతోడని సైన్యముల కధిపతియగు యావె ప్రమాణము చేయుచున్నాడు ఆయన తన బలముచేత భూమిని సృష్టించెను తన జ్ఞానముచేత ప్రపంచమును స్థాపించెను తన ప్రజ్ఞచేత ఆకాశమును విశాలపరచెను.

హగ్గయి 2:6 మరియు సైన్యములకు అధిపతియగు యావె సెలవిచ్చునదేమనగా ఇక కొంతకాలము ఇంకొకమారు ఆకాశమును భూమిని సముద్రమును నేలను నేను కంపింపజేతును.

హగ్గయి 2:21 యూదా దేశపు అధికారియగు జెరుబ్బాబెలుతో ఇట్లనుము ఆకాశమును భూమిని నేను కంపింపజేయుచున్నాను.

అపో. కార్యములు 4:24 వారు విని, యేక మనస్సుతో యెలోహీమ్ కిట్లు బిగ్గరగా మొఱపెట్టిరి. నాథా, నీవు ఆకాశమును భూమిని సముద్రమును వాటిలోని సమస్తమును కలుగజేసినవాడవు.

అపో. కార్యములు 14:15 అయ్యలారా, మీరెందుకీలాగు చేయుచున్నారు? మేము కూడ మీ స్వభావమువంటి స్వభావముగల నరులమే. మీరు ఈ వ్యర్థమైనవాటిని విడిచి పెట్టి,

Isaac E. Kusuma

ఆకాశమును భూమిని సముద్రమును వాటిలో ఉండు సమస్తమును సృజించిన జీవముగల యెలోహీమ్ వైపు తిరుగవలెనని మీకు సువార్త ప్రకటించుచున్నాము.

హెబ్రీయులకు 12:26 అప్పుడాయన శబ్దము భూమిని చలింపచేసెను గాని యిప్పుడు నేనింకొకసారి భూమిని మాత్రమేకాక ఆకాశమును కూడ కంపింపచేతును అని మాట యిచ్చియున్నాడు.

ప్రకటన గ్రంథం 14:7 అతడు మీరు యెలోహీమ్ కి భయపడి ఆయనను మహిమపరచుడి; ఆయన తీర్పుతీర్చు గడియ వచ్చెను గనుక ఆకాశమును భూమిని సముద్రమును జలధారలను కలుగజేసిన వానికే నమస్కారము చేయుడి అని గొప్ప స్వరముతో చెప్పెను.

ప్రకటన గ్రంథం 21:1 అంతట నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచితిని. మొదటి ఆకాశమును మొదటి భూమియు గతించిపోయెను. సముద్రమును ఇకను లేదు.

## ఆకాశానికి భూమికి యాహె యే దేవుడు:

==============================

ఆదికాండము 14:23 ఆకాశమునకు భూమికిని సృష్టికర్తయును సర్వోన్నతుడును యెలోహీమ్ అయిన యాహె యెదుట నా చెయ్యి యెత్తి ప్రమాణము చేసియున్నాను.

కీర్తనల గ్రంథము 47:7 యెలోహీమ్ సర్వభూమికి రాజై యున్నాడు రమ్యముగా కీర్తనలు పాడుడి.

అపో. కార్యములు 17:24 జగత్తును అందలి సమస్తమును నిర్మించిన యెలోహీమ్ తానే ఆకాశమునకును భూమికిని సర్వాధికారియైయున్నందున హస్తకృతములైన ఆలయములలో నివసింపడు.

Isaac E. Kusuma

**ఆకాశమును, భూమిని కలుగజేసినవాడు యావె అని ఈ వాక్యములన్నీ చెపుతున్నవి. ఇకపోతే పాతాళము ఒకటి ఉన్నది. దానికి దేవుడు ఎవరు అనేది కూడా చూద్దామా!**

కీర్తనలు 139:8. నేను ఆకాశమునకెక్కినను నీవు అక్కడను ఉన్నావు నేను పాతాళమందు పండుకొనినను నీవు అక్కడను ఉన్నావు.

1 సమూయేలు 2:6 జనులను సజీవులనుగాను మృతులనుగాను చేయువాడు యావెయే పాతాళమునకు పంపుచు అందులోనుండి రప్పించుచుండువాడు ఆయనే.

ఆమోసు 9:2 వారు పాతాళములో చొచ్చి పోయినను అచ్చటనుండి నా హస్తము వారిని బయటికి లాగును; ఆకాశమునకెక్కి పోయినను అచ్చటనుండి వారిని దింపి తెచ్చెదను.

యోనా 2:1. ఆ మత్స్యము కడుపులోనుండి యోనా యావెను ఈలాగున ప్రార్థించెను. 2. నేను ఉపద్రవములో ఉండి యావెకు మనవి చేయగా ఆయన నాకు ప్రత్యుత్తరమిచ్చెను; పాతాళగర్భములో నుండి నేను కేకలువేయగా నీవు నా ప్రార్థన నంగీకరించియున్నావు.

**దేవుడు ఆకాశమునకు దేవుడే: దేవుడు భూమికి దేవుడే: దేవుడు పాతాళమునకు దేవుడే:**

నిర్గమ 20:4. పైన ఆకాశమందేగాని క్రింది భూమియందేగాని భూమిక్రింద నీళ్లయందేగాని యుండు దేని రూపమునయినను విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు; వాటికి సాగిలపడకూడదు వాటిని పూజింపకూడదు.
దేవుడు ఆకాశమునకు దేవుడే: దేవుడు భూమికి దేవుడే: దేవుడు పాతాళమునకు దేవుడే:

Isaac E. Kusuma

ద్వితీ 5:7. నేను తప్ప వేరొక దేవుడు నీకుండకూడదు. 8. పైనున్న ఆకాశమందే గాని, క్రిందనున్న భూమి యందే గాని భూమి క్రిందనున్న నీళ్లయందే గాని యుండు దేని పోలికనైన విగ్రహమును చేసికొనకూడదు.

**ఈ మూడు స్థలాలకి ఒకడే దేవుడా? లేక ఆకాశానికి ఒక దేవుడు, భూమికి ఇంకో దేవుడు, పాతాళానికి ఇంకొక దేవుడు ఉన్నాడా? అలా లేనప్పుడు .........**

క్రైస్తవ బోధకులు చెపుతున్న లేక ఆడుతున్న నాటకాలు ఏమిటి? అనేది ఇప్పుడు మనం పరిశీలన చెయ్యాలి:

మత్తయి 3:16,17 వచనాలు తీసి ఆకాశములో తండ్రి ఉన్నాడని, భూమి మీద నీళ్ళలో కుమారుడు ఉన్నాడని, వీళ్ళిద్దరి మధ్య పరిశుద్దాత్మ పావురమువలె ఉన్నాడని చెప్పి దీనిని త్రిత్వము అని కొంతమంది అబద్ద బోధకులు చెపుతుంటే, మరికొంతమంది అబద్ద బోధకులు వీరు ముగ్గురు ఒక్కటి కాదుగాని ముగ్గురు వేరు వేరుగా ఉన్నారని ముగ్గురు దేవుళ్ళు అని కథలు చెపుతుంటే మనం ఎంత చక్కగా మోసపోతూ వింటున్నామో ఒకసారి ఆలోచించాలి.

**నిర్గమ 20:4.** పైన ఆకాశమందేగాని క్రింది భూమియందేగాని భూమిక్రింద నీళ్లయందేగాని **.....(ఒక్కడే ఉన్నాడా లేక ముగ్గురు ఉన్నారా?)**

**ద్వితీ 5:7.** నేను తప్ప వేరొక దేవుడు నీకుండకూడదు. 8. పైనున్న ఆకాశమందే గాని, క్రిందనున్న భూమి యందే గాని భూమి క్రిందనున్న నీళ్లయందే గాని .....**(ఒక్కడే ఉన్నాడా లేక ముగ్గురు ఉన్నారా?)**

Isaac E. Kusuma

# త్రిత్వము అంటే.....

ముగ్గురు సమానముగా ఉండాలి:

సమాన హోదా కలిగి ఉండాలి:

ముగ్గురు ఒకేలా ఉండాలి కూడా:

**ఇదేమిటి! ఒకరు మహా వృద్ధుడు, ఒకరు మంచి యవ్వనస్తుడు, ఇంకొకరు పావురము?**



దీన్ని త్రిత్వము అని ఎవరైనా  అంటారా? త్రిత్వము అనేదానికి నిర్వచనం చెప్పే క్రైస్తవ బోధకుడు ఎవడైనా ఉన్నాడా? ఉంటే...ఈ నంబర్ కి ఫోన్ చేసి చెప్పండి: 98493 85038

అని మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఇక పైనుండి మాట్లాడే దేవుడు శరీరం ధరించి క్రిందికి వస్తే క్రింది నుండి పైకి మాట్లాడలేడా? పైనుండి క్రిందికి స్వరాన్ని పంపించగలిగే దేవుడు క్రింది నుండి పైకి స్వరాన్ని పంపించలేడా? అలా ఎప్పుడైనా మీరెందుకు ఆలోచించలేదు?

దేవుడు అంటే సర్వాంతర్యామి. అన్ని ప్రదేశాల్లోను ఉంటాడు. మనిషి అయితే అలా ఉండలేదు. దేవునిని మనిషిలా ఎలా అనుకుంటున్నారు?

క్రొత్త నిబంధనలో త్రిత్వము ఉన్నదా అంటే లేదు అనే చెప్పాలి. అసలు ఈ త్రిత్వము అనే దానిని మొట్ట మొదటి క్రైస్తవ్యానికి అంటించింది రెండవ శతాబ్దములో టెర్టూలియన్ అనే వ్యక్తి. ఇక 325 లో కాన్ స్టంటైన్ నాయకత్వంలో అధికంగా ప్రభలింది. అప్పటినుండి ఎన్నో తప్పుడు సిద్ధాంతములు క్రైస్తవ్యంలో చొరబడ్డాయి. ఇక మత్తయి 28:19 అనే ఆ వాక్యం కూడా చొప్పించబడినట్లుగానే 80 క్రొత్త నిబంధన తర్జుమా బైబిళ్ళు ఋజువుచేస్తున్నాయి. ప్రూఫ్ కావాలి అంటే అడగండి. ఈ నంబరుకు (98493 85038) మీ వాట్సప్ నుండి అడగండి, పంపిస్తాను. **"నా నామములో వారికి బాప్తీస్మమియ్యుడి"** అని ఉంది అని 80 తర్జుమా బైబిళ్ళు చెపుతున్నాయి. గనుక సత్యాన్వేషులు రీసెర్చ్ చెయ్యాలి. దేవుడు శరీరం ధరించి వచ్చాడని 1.తిమోతి 3:16 చెపుతుంది. ఇదే వచనం హెబ్రీలోను, గ్రీకులోను కూడా **"దేవుడు శరీరం ధరించి వచ్చాడని" తరువాత ఆయన ఆరోహణుడై "తేజోమయుడయ్యాడని" వాక్యం చెపుతుంది.** తేజోమయుడు అంటే వెలుగు అయ్యిపోయాడని తెలియడం లేదా? వెలుగు అంటే దేవుడే గదా!. ఈ మర్మం అందరికి ఎందుకు అర్థం అవుతుంది? గనుక ఆలోచించండి.

**1 కోరింథీయులకు 8:4 ఒక్కడే దేవుడు తప్ప వేరొక దేవుడు లేడనియు ఎరుగుదుము.**

**1 కోరింథీయులకు 8:6 మనకు ఒక్కడే దేవుడున్నాడు.**

**1 కోరింథీయులకు 12:6 అందరిలోను అన్నిటిని జరిగించు దేవుడు ఒక్కడే.**

**ఎఫెసీయులకు 4:6 అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే.**

Isaac E.Kusuma

**యెషయా 44:24** గర్భమునుండి నిన్ను నిర్మించిన నీ విమోచకుడగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు యెహోవాను **నేనే** సమస్తమును జరిగించువాడను **నేనొకడనే** ఆకాశమును విశాలపరచినవాడను **నేనే** భూమిని పరచినవాడను

**యోబు 9:8** **ఆయన ఒక్కడే** ఆకాశమండలమును విశాలపరచువాడు సముద్రతరంగములమీద ఆయన నడుచుచున్నాడు.

**కీర్తనల గ్రంథము** 146:6 **ఆయన** ఆకాశమును భూమిని సముద్రమును దానిలోని సర్వమును సృజించినవాడు

**అపో. కార్యములు 4:24** నాథా, **నీవు** ఆకాశమును భూమిని సముద్రమును వాటిలోని సమస్తమును కలుగజేసినవాడవు.

**అపో. కార్యములు 14:15** ఆకాశమును భూమిని సముద్రమును వాటిలో ఉండు సమస్తమును సృజించిన జీవముగల **యెలోహీమ్** వైపు తిరుగవలెనని మీకు సువార్త ప్రకటించుచున్నాము.

Isaac E. Kusuma